కేటీఆర్‌ను కలిసిన నాయకులు

కేటీఆర్‌తో సెల్ఫీ తీసుకుంటున్న నేరెళ్ల రాజు

కాశీబుగ్గ, ఏప్రిల్ 24: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ప్రాంగణాన్ని బుధవారం రాత్రి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సందర్శించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట డివిజన్ల ఫోరం కన్వీనర్, వరంగల్ పీఏసీఎస్ డైరెక్టర్ నేరెళ్ల రాజు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సెల్ఫీ తీసుకున్నారు.

సాయిశివాణిని అభినందిస్తున్న నన్నపునేని

సాయిశివానికి నన్నపునేని అభినందన

ఖిలావరంగల్, ఏప్రిల్ 24: సివిల్స్‌లో ఆలిండియా 11వ ర్యాంక్ సాధించిన శివనగర్‌కు చెందిన సాయిశివాణిని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, 34వ డివిజన్ కార్పొరేటర్ కుమారస్వామి గురువారం శాలువా కప్పి సత్కరించి అభినందించారు. అలాగే, మిల్స్‌కాలనీ ఎస్సై సురేశ్, సామాజికవేత్త ఎం అశోక్, డాక్టర్ చింతం ప్రవీణ్ వేర్వేరుగా సాయిశివాణిని కలిసి అభినందనలు తెలిపారు. ఆమె 11వ ర్యాంక్ సాధించడం జిల్లాకు గర్వకారణమని కొనియాడారు. పద్మశాలీ సంఘం 35వ డివిజన్ అధ్యక్షుడు గడ్డం రవి, అంకతి అఖిల్, తౌటం శివ, లింగం పాల్గొన్నారు. అలాగే, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ సాయిశివాణిని అభినందించారు.

డాగ్ షెడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

వరంగల్, ఏప్రిల్ 24: డాగ్ షెడ్‌ను త్వరగా పూర్తి చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం చింతగట్టులోని యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను తనిఖీ చేశారు. సెంటర్‌లో ప్రతి రోజూ ఎన్ని కుక్కలకు ఆపరేషన్లు చేస్తున్నారని అధికారులను అడిగారు. నిత్యం 20 కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నామని, అదనపు షెడ్ పనులు పూర్తయితే మరో 20 ఆపరేషన్లు చేయొచ్చని అధికారులు వివరించారు.

గ్రీన్ ల్యాండ్ ఆక్రమణలను నియంత్రించాలి

నర్సరీని పరిశీలిస్తున్న కమిషనర్

వరంగల్, ఏప్రిల్ 24: గ్రేటర్ పరిధిలోని గ్రీన్ ల్యాండ్ ఆక్రమణల నియంత్రణకు ఇనుప ముళ్ల కంచెలు ఏర్పాటు చేయాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం ఎల్లాపూర్ సమీపంలోని బల్దియా నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు. వన మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని బల్దియా ఆధ్వర్యంలోని 12 నర్సరీల్లో 10 లక్షల మొక్కలు పెంచేలా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేశ్ పాల్గొన్నారు. అలాగే, ఎల్కతుర్తి జంక్షన్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలని కుడా వైస్ చైర్మన్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఎల్కతుర్తి జంక్షన్ పనులను పరిశీలించారు.

ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సువర్ణ

'ఉత్తమ' విద్యార్థులకు సన్మానం

నర్సంపేట, ఏప్రిల్ 24: ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను పలువురు అభినందించారు. పట్టణంలోని సర్వాపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినులు ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సువర్ణ తెలిపారు. విద్యార్థినులు సృజన, నిహారిక, నందిని, అంకిత, భానుమతి, సమత, హర్షిత, దేవిని సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ మల్లేశ్‌చంద్ర, అధ్యాపకులు కృష్ణకుమారి, మహిపాల్, కృష్ణమోహన్‌సింగ్, వెంకట్ రెడ్డి, రజిత, అనూష పాల్గొన్నారు. మండలంలోని గురిజాలలో వేముల అజిక్షిత్‌గౌడ్ ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు 468 మార్కులు సాధించింది. గీత పారిశ్రామిక సహకార సంఘం, సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ, కౌండిన్య పరస్పర సహకార సంఘాల ఆధ్వర్యంలో సత్కరించారు.

నిందితుడి రిమాండ్

నల్లబెల్లి, ఏప్రిల్ 24: ఇద్దరు దొంగలపై కేసు నమోదు చేసిన పోలీసులు ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు. మండలంలోని నందిగామలో రెండు మేకలు, రెండు గొర్రెలు, ఆత్మకూరు మండలం సీతారాంపూర్‌లో రెండు మేకలను అపహరించిన ఘటనకేసర్ పరిధి బ్రూక్‌బాండ్ కాలనీకి చెందిన కొత్త కొండ వికాస్‌తోపాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నిజాంపల్లికి చెందిన బమ్మ తిరుపతిని గుర్తించారు. ఇందులో ఒకరిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. పరారీలో ఉన్న తిరుపతిని త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. అతడి నుంచి కారు, రూ. 20 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 24: జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ముదిరాజ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముదిరాజ్‌ల హక్కుల సాధన కోసం తెలంగాణ ముదిరాజ్ సమాజ్ ఆధ్వర్యంలో దారం యువరాజ్ బృందం సమ్మక్క-సారలమ్మ గద్దెల నుంచి చేపట్టిన పాదయాత్ర గురువారం మండలకేంద్రానికి చేరకుంది. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ మండల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీసీ నాయకులు గండాల మదన్‌కుమార్, దామ సాంబయ్య, పాండవుల రాంబాబు, బయ్య జంపయ్య, వెంకటేశ్, నర్సింగం, బయ్య కుమార్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సొమ్ము ప్రయాణికురాలికి అందజేత

నర్సంపేట, ఏప్రిల్ 24: ప్రయాణికురాలు బస్సులో పోగొట్టుకున్న సొమ్మును ఆర్టీసీ సిబ్బంది తిరిగి అందజేసి నిజాయితీ చాటుకున్నారు. యాస్మిన్ సుల్తానా అనే ప్రయాణికురాలు నర్సంపేట నుంచి ఆదిలాబాద్‌కు వెళ్తూ బస్సులో తాను కూర్చున్న సీటులో రూ. 1,740 నగదు ఉన్న పర్సు, మెడికల్ రిపోర్ట్స్, ఆధార్‌కార్డును మర్చిపోయి బస్సు దిగింది. గమనించిన నర్సంపేట డిపో కండక్టర్ వైపీ కుమార్ డిపో మేనేజర్ సమక్షంలో గురువారం ఆమెకు అందించి నిజాయితీ చాటుకున్నాడు.

కాశీబుగ్గ: ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, నర్సంపేట: పట్టణంలోని 5వ, 8వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

గులాబీ జాతరకు భారీగా తరలిరావాలి

- బీఆర్ఎస్ సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయాలి
- పార్టీ శ్రేణుల పిలుపు
- ఇంటింటా ప్రచారం, వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

నర్సంపేట/కాశీబుగ్గ, ఏప్రిల్ 24: గులాబీ జాతరకు ప్రజలు భారీగా తరలిరావాలని పార్టీ జిల్లా నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెళ్లి వెంకటనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని 4వ, 5వ, 8వ వార్డుల్లో బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సన్నాహక సమావేశాలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరగనున్న మహాసభకు పార్టీ శ్రేణులు, ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ ప్రచార వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే, బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమకారులు తరలిరావాలని వరంగల్ 19వ డివిజన్ అధ్యక్షుడు సిలువేరు పవన్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కాశీబుగ్గలో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. క్యాతం రంజిత్, పుల్లా రమేశ్, అంబరిష్, బాషిపాక రవి, జీకే సంపత్, చంద్రమౌళి, కరుణ, కిరణ్‌నాయక్, కలివేలి శేషు, నాసం హరీశ్, హరి, రాజేశ్, రాజు, ప్రకాశ్ పాల్గొన్నారు.

సభకు తుఫాన్‌లా తరలిరావాలి

గీసుగొండ/పర్వతగిరి: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గీసుగొండ మండలం నుంచి వేలాది మంది తుఫాన్‌లా తరలిరావాలని మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, మాజీ సర్పంచ్ పూండ్రు జైపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎలుకుర్తి, గీసుగొండ, మచ్చాపురం, కొమ్మాల, విశ్వనాథపురం, శాయంపేటలో పార్టీ నాయకులతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు శిరిషే శ్రీకాంత్, నాయకులు బోడకుంట్ల ప్రకాశ్, మంత రాజయ్య, నాగేశ్వర్‌రావు, అభిషేక్, లెనిన్, ప్రమోద్, చంద్రమౌళి, రాజేందర్, కోటి పాల్గొన్నారు. అంతేకాకుండా గులాబీ సైన్యాన్ని చూసి పాలకుల గుండెల్లో వణుకు పుట్టేలా బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ మండల అధ్యక్షులడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పలు గ్రామాల్లో నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు బూర శ్యామ్, బాల్లె వెంకట్ రాజు, మసాని వెంకట్, బర్ల రాజశేఖర్, కందికట్ల ప్రవీణ్, జనగాం శ్రీనివాస్, మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్, పిట్టల రాజు, బద్రు, దేవేందర్, మోహన్ పాల్గొన్నారు.



పోచమ్మమైదాన్‌లోని భారత జాగృతి అధికార ప్రతినిధి సుశీల్‌గౌడ్ కుటుంబ సభ్యులతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- స్వాగతం పలికిన మహిళలు

కాశీబుగ్గ: నాంచారమ్మ బుట్టను నెత్తిన ఎత్తుకున్న ఎమ్మెల్సీ కవిత

కాశీబుగ్గ, ఏప్రిల్ 24: తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. వరంగల్ 14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్‌లోని బీఆర్ఎస్ నాయకుడు, ఉద్యమకారుడు, తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ నివాసంలో గురువారం ఆమె తేనేటి విందులో పాల్గొన్నారు. అలాగే, రాజశేఖర్ కూతురుకు నూతన వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం కవిత మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ ఆదివాసి ఎరుకల సామాజిక వర్గాన్ని గుర్తించి హైదరాబాద్ కేంద్రంగా ఎరుకల ఆత్మగౌరవ భవనంతో పాటు ఎరుకల ఎంపరమెంట్ పథకాన్ని అమలు చేసినట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ రూప్‌సింగ్, తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, ఆర్‌బీఎస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు ఎల్లాపుల లలితాయాదవ్, కార్పొరేటర్ మరుపల్ల రవి, మాజీ కార్పొరేటర్ చింతల యాదగిరి, నాయకులు గండ్రాతి భాస్కర్, కొత్తపల్లి యాదగిరి, కొంగరి సుదర్శన్, సమ్మక్క, లావణ్య, సంతోష్, మల్లయ్య, అశోక్, నాగరాజు, కల్యాణ్, రాజమౌళి, విజయ, హైమావతి, వనజ పాల్గొన్నారు. అలాగే, ఎరుకల ఆదివాసి తేనేటి విందులో పాల్గొన్నారు. అలాగే, నీల మూలదైవమైన నాంచారమ్మ బుట్టను కవిత నెత్తిన ఎత్తుకున్నారు.

పార్టీ కోసం పని చేసిన వారికి అండ

పోచమ్మమైదాన్/కాశీబుగ్గ/గిర్మాజీపేట: రజతోత్సవ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన ఎమ్మెల్సీ కవిత వరంగల్‌లో విస్తృతంగా పర్యటించారు. నగరంలో శ్రీభద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం పోచమ్మమైదాన్‌లోని భారత జాగృతి అధికార ప్రతినిధి మడిపల్లి సుశీల్‌గౌడ్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. పార్టీ కోసం పని చేసిన వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే, వరంగల్ 14వ డివిజన్‌లోని ఎస్ఆర్‌నగర్‌కు వచ్చిన ఎమ్మెల్సీ కవితకు బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు పత్రి రాజపోషాలు, పత్రి సుభాష్, పుల్లా రమేశ్ ఘన స్వాగతం పలికారు. అంతేకాకుండా ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు షమీమ్ మసూద్ కలిసి స్వాగతం పలికారు.

కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని ఖండించిన ప్రజలు



వరంగల్ లీగల్: కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

కరీమాబాద్/గీసుగొండ/నర్సంపేట/వరంగల్ లీగల్, ఏప్రిల్ 24: కర్మీర్‌లో సందర్శకులపై ఉగ్రవాదుల దాడిని ఉర్సు రంగలీలా మైదానం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఖండించారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి గురువారం ఉర్సు రంగలీలా మైదానం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉర్సు గుట్ట వద్ద నివాళులర్పించారు. ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పాలని వారు కోరారు. దేశమంతా కలిసికట్టుగా ఉండాలన్నారు. అలాగే, గీసుగొండ మండలంలోని ఊకల్‌లో అమరుల ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుడు ధనుంజయ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అలాగే, పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషమని నర్సంపేట బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోటూరి రవి పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపిన ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ నర్సంపేట కోర్టులో నర్సంపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి కోర్టు విధులు బహిష్కరించారు. మృతి చెందిన పర్యాటకుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో నర్సంపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు షేక్ రహీముద్దీన్, సీనియర్ న్యాయవాదులు పుట్టపాక రవి, గూళ్ల ప్రభాకర్, సిలువేరు కిరణ్‌కుమార్, ఠాకూర్ సునీత, అంబటి రాజ్‌కుమార్, దాస్యం రంగనాథస్వామి, బొడ్డుపల్లి అజయ్, పొనుగోటి అజయ్, ప్రవంతి, మంచిక రమేశ్, దూడెల సాంబయ్య పాల్గొన్నారు. అలాగే, హనుమకొండలోని కోర్టు సముదాయంలో కర్మీర్‌లో ఉగ్రదాడిని న్యాయవాదులు ముక్తకంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. అనంతరం కోర్టు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హనుమకొండ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వలుస సుధీర్, హనుమకొండ అధ్యక్షుడు పులి సత్యనారాయణ, న్యాయవాదులు సహోదరరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, మహమూద్, శ్యామ్‌సుందర్‌రావు, శ్యామ్‌సుందర్‌రెడ్డి, అఖిల్ పాషా పాల్గొన్నారు.

బోల్తాపడిన ఎడ్లబండి

కాంగ్రెస్ నేతల అత్యుత్సాహం..

ఎడ్లబండి బోల్తా

సంగెం, ఏప్రిల్ 24: కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహంతో ఎడ్లబండి బోల్తా కొట్టిన ఘటన మండలంలో గురువారం సాయంత్రం జరిగింది. కాట్రపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జైభీమ్, జైబాపూ, జైసంవిధాన్ కార్యక్రమంలో పటాకులు పేల్చారు. అలాగే, డీజే సౌండ్స్‌కు ఎడ్లు బెదిరి నిర్మాణంలో ఉన్న డ్రైనేజీలో ఎడ్లు పడిపోగా, బండి రోడ్డుపై తలకిందులైంది. దీంతో తనకు తీవ్ర నష్టం జరిగిందని రైతు కట్ల కొమురయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

మార్కెట్‌కు ప్రతి బుధవారం సెలవు

కాశీబుగ్గ, ఏప్రిల్ 24: ఎండ తీవ్రత పెరుగుతున్నందున కార్మికుల అభ్యర్థన మేరకు ప్రతి బుధవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు సెలవు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ నెల 30 నుంచి జూన్ 11వ తేదీ వరకు ప్రతి బుధవారం సెలవు ఇస్తున్నట్లు తెలిపారు. అడ్తి, ఖరీదు వ్యాపారులతోపాటు రైతులు, కార్మికులు గమనించాలని కోరారు.

వేలం పాటల సమయంలో మార్పులు

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మిర్చి బీటును ఉదయం 7.05 గంటలకు, పత్తి బీటు ఉదయం 8.05 గంటలు, పల్లికాయ బీటు ఉదయం 8.15 గంటలు, పసుపు బీటు 8.30 గంటలు, అపరాలు, ధాన్యం ఉదయం 8.45 గంటలకు వ్యవసాయ ఉత్పత్తుల వేలం పాటలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కార్మికుల అభ్యర్థన మేరకు సమయంలో మార్పులు చేసినట్లు పేర్కొన్నారు.

చింతచెట్టు పైనుంచి పడి ఒకరి మృతి

లక్ష్మణ్‌స్వామి (ఫైల్)

నెక్కొండ, ఏప్రిల్ 24: చింతచెట్టు ఎక్కిన ఒకరు ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన ఘటన మండలంలోని దీక్షకుంటలో గురువారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చిరబోయిన లక్ష్మణ్‌స్వామి(38) చింతచెట్టు ఎక్కి కాయలు తెంచుతున్నాడు. ఈ క్రమంలో కాలుజారి కిందపడి పోయాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని నర్సంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య స్వప్న, కుమారుడు రిత్విక్, కుమార్తె హరిహర ఉన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

నర్సంపేట, ఏప్రిల్ 24: ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని మాదన్నపేటలో జరిగింది. గ్రామానికి చెందిన పెండ్యాల అశోక్(38)-రజిత దంపతులకు ఇద్దరు సంతానం. అశోక్ చేపలు విక్రయిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. రజిత కూలీ పనులు చేస్తున్నది. ఈ నెల 8న సాయంత్రం అశోక్ చేపలు తీసుకొని బైక్‌పై భాంజీపేటకు వెళ్లాడు. చేపలు అమ్ముకొని రాత్రి తిరిగి ఇంటికి బైక్‌పై వస్తున్న క్రమంలో గాలికి రోడ్డుపై పడిపోయిన చెట్టును ఢీకొని గాయపడ్డాడు. అతడిని హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.

బాలికను తీసుకెళ్లిన ప్రబుద్ధుడు

నర్సంపేట, ఏప్రిల్ 24: మాయమాటలు చెప్పి బాలికను తీసుకెళ్లిన ఘటన మండలంలోని ఓ గ్రామంలో వెలుగుచూసింది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక ఇదే గ్రామంలోని జడ్పీహెచ్ఎస్‌లో 9వ తరగతి చదువుతున్నది. వరుసకు బాబాయ్ అయిన వ్యక్తి ఆమెకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

వర్ధన్నపేటలో ఎడ్ల బండ్లకు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

వర్ధన్నపేటకు చేరిన ఎడ్ల బండ్లు

వర్ధన్నపేట, ఏప్రిల్ 24: ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ వజ్రోత్సవ సభకు సూర్యాపేట నుంచి వస్తున్న ఎడ్ల బండ్లు గురువారం సాయంత్రం వర్ధన్నపేటకు చేరుకున్నాయి. ఇల్లంద కంఠమహేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఎడ్ల బండ్లలో వచ్చిన రైతులు బస చేశారు. వర్ధన్నపేటకు ఎడ్ల బండ్లు ర్యాలీగా రావడంతో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, జిల్లా నాయకులు గుజ్జ సంపత్‌రెడ్డి, గుజ్జ గోపాల్‌రావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పట్టణంలో ర్యాలీగా వస్తున్న ఎడ్లబండ్లను చూసేందుకు పెద్ద సంఖ్యలో యువకులు, బీఆర్ఎస్ అభిమానులు రహదారిపైకి చేరుకొని స్వాగతించారు. ఎడ్ల బండ్లలో వస్తున్న రైతులకు నల్లగొండ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి సతీమణి రేగట్టె శోభారెడ్డి తాను దాచుకున్న డబ్బులతో ఆహారం, మజ్జిగ, తాగునీటి ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తూళ్ల కుమారస్వామి, సిలువేరు కుమారస్వామి, కొండేటి శ్రీనివాస్, దుగ్యాల మాధవరావు, పూజారి రఘు, కన్నం కుమార్, పెంచాల కుమారస్వామి, కంజర్ల మహేశ్, తిరుపతి సురేశ్, అంబటి ఎల్లస్వామి, నర్సయ్య పాల్గొన్నారు.

నలుగురిపై కేసు నమోదు

నర్సంపేట, ఏప్రిల్ 24: అదనపు కట్నం కోసం వేధిస్తున్న నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని ముత్తోజిపేటకు చెందిన దంతాల సరిత వివాహం అనిల్‌తో జరిగింది. సరిత తల్లిదండ్రులు కట్నకానుకలు అందించారు. ఇటీవల అనిల్‌తోపాటు అత్తామామ, మరిది అదనపు కట్నం కోసం తరచూ సరితను వేధిస్తున్నారు. ఈ మేరకు గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అనిల్‌తోపాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

బొల్లికుంటలో చోరీ

కరీమాబాద్, ఏప్రిల్ 24: మామునూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని సింగారం క్రాస్ బొల్లికుంటలో గురువారం ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. బాధితుడు ఆవునూరి యాదగిరి హనుమకొండలోని బంధువుల ఇంటికి వెళ్లొచ్చేసరికి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. రూ. 3 లక్షల విలువైన బంగారంతోపాటు రూ. 15 లక్షల నగదు చోరీకి గురైనట్లు తెలిపాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కరీమాబాద్, ఏప్రిల్ 24: ఓసిటీ ప్రాంతానికి చెందిన మాడిశెట్టి రాజు ఈ నెల 22న బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలో మిత్రుడితో మాట్లాడుతున్నాడు. టిప్పర్ వేగంగా వచ్చి చెట్టు కొమ్మలను తాకడంతో కొమ్మ విరిగి రాజుపై పడడంతో గాయపడ్డాడు.

ఒకరి అరెస్టు

నర్సంపేట, ఏప్రిల్ 24: వృద్ధురాలిపై లైంగిక దాడికి యత్నించిన ఒకరిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన దివ్యాంగ వృద్ధురాలిపై ఇదే గ్రామానికి చెందిన వేల్పుల ప్రవీణ్ మద్యం మత్తులో లైంగిక దాడికి యత్నించాడు. బాధితురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రవీణ్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి తెలిపారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

ఖానాపురం: బుధరావుపేటలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

రాయపర్తి/ఖానాపురం, ఏప్రిల్ 24: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని గురువారం రాయపర్తి మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కూచన ప్రకాశ్ సారథ్యంలో కొండూరు జీపీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశాభివృద్ధిలో పల్లె సీమలే ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి పంచాయతీరాజ్ కార్యక్రమాలు ఎంతగానో ఉపకరిస్తున్నట్లు చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్‌నాయక్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శులు నిమ్మల రాజు, వల్లె వినోద్‌కుమార్, నాయకులు గారె నర్సయ్య, కర్ర రవీందర్‌రెడ్డి, కుందూరు రాంరెడ్డి, యాకయ్య, యాకయ్య, సురేశ్, ప్రశాంత్, రాంబాబు, రాజు, నర్సింహామూర్తి, మాంజ్యానాయక్, వరుణ్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే, ఖానాపురంలో కార్యదర్శులు పంచాయతీరాజ్ చట్టం ఉపయోగాలను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.

కొండా వర్గీయుల దాడి

గీసుగొండ, ఏప్రిల్ 24: గొర్రెకుంట లారీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎండీ ఫిరోజ్ అలీ, ప్రధాన కార్యదర్శి షేక్ అమ్జత్ పాషాపై కొండా వర్గీయులైన నవీన్‌రాజ్ వర్గానికి చెందిన సభ్యులు శ్రీకాంత్, శంకర్, రంజిత్, అజిత్, రాకేశ్, దిలీప్ కలిసి దాడి చేశారు. ఈ మేరకు ఫిరోజ్ అలీ, అమ్జత్‌పాషా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత అసెంబ్ల